తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## ఇస్రో దూకుడు...

**డిసెంబర్ 15న అమెరికాకు చెందిన భారీ ఉపగ్రహ ప్రయోగం**

-డిసెంబర్ 15న అమెరికా బ్లూబర్డ్-6 ఉపగ్రహ ప్రయోగం
-ఇస్రో అత్యంత శక్తిమంతమైన LVM3 రాకెట్‌తో ఈ ప్రయోగం
-బ్లూ బర్డ్-6 కమ్యూనికేషన్ శాటిలైట్ బరువు 6.5 టన్నులు
భారత్-అమెరికా మధ్య ఇది రెండో అతిపెద్ద అంతరిక్ష సహకారం



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) వాణిజ్య ప్రయోగాల్లో మరో కీలక మైలురాయిని అందుకోబోతోంది. అమెరికాకు చెందిన 6.5 టన్నుల బరువున్న 'బ్లూబర్డ్-6' కమ్యూనికేషన్స్ ఉపగ్రహాన్ని డిసెంబర్ 15న నింగిలోకి పంపనుంది. ఇస్రోకు చెందిన అత్యంత శక్తిమంతమైన లాంచ్ వెహికల్ మార్క్-3 LVM3) రాకెట్ ద్వారా ఈ ప్రయోగాన్ని చేపట్టనున్నారు. వాణిజ్యపరంగా ప్రయోగిస్తున్న అత్యంత బరువైన ఉపగ్రహాలలో ఇది ఒకటి.

## అమరావతికి శాశ్వత హైకోర్టు..

**పార్లమెంటులో బిల్లు పెడతాం: కేంద్ర మంత్రి పెమ్మసాని**

-ఈ పర్యాయం లేదా వచ్చే పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు అని వెల్లడి
సాంకేతిక కారణాలతోనే ఆలస్యం అవుతోందన్న పెమ్మసాని

## 'అఖండ 2' సినిమాకు తెలంగాణ హైకోర్టు షాక్...

**టికెట్ రేట్ల పెంపు జీవో రద్దు**

-'అఖండ 2' సినిమాకు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురు
-ప్రీమియర్ షోలు, టికెట్ ధరల పెంపు జీవో సస్పెండ్
-నిర్మాత, ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన న్యాయస్థానం

## గిరిజన పాఠశాలల్లో 417 ఉపాధ్యాయ పోస్టుల అప్‌గ్రేడేషన్‌కు గ్రీన్ సిగ్నల్

ప్రభుత్వ ఉద్యోగులకు రెండు విడతల కరువు భత్యం మంజూరు

కుప్పం చెక్‌డ్యామ్ పనులకు సవరించిన అంచనాలకు ఆమోద ముద్ర

కాలం చెల్లిన చట్టాల స్థానంలో కొత్త జైళ్ల చట్టం బిల్లుకు ఆమోదం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో పలు కీలక ప్రతిపాదనలకు ఆమోదముద్ర పడింది. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో రహదారుల విస్తరణ, ఉద్యోగుల సంక్షేమం, విద్యా రంగం, జైళ్ల సంస్కరణలకు సంబంధించిన ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం అనంతరం కేబినెట్ నిర్ణయాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరాలు వెల్లడించారు.

## ఎస్ఐఆర్ పేరుతో ఓట్లను లాక్కుంటారు

**ఢిల్లీ నుంచి పోలీసులను తీసుకువచ్చి బెదిరిస్తారన్న మమతా బెనర్జీ**

## విజయ్‌కు షాక్...

**డీఎంకేలో చేరిన అత్యంత సన్నిహితుడు**

-విజయ్ పార్టీ టీవీకేకు ఎదురుదెబ్బ
-పార్టీని వీడి డీఎంకేలో చేరిన విజయ్ సన్నిహితుడు సెల్వకుమార్
-టీవీకేలో గౌరవం దక్కలేదని ఆరోపణ

తమిళ సూపర్‌స్టార్ విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ ఏర్పాటైన కొద్ది కాలానికే అంతర్గత సమస్యలు బయటపడుతున్నాయి. తాజాగా విజయ్‌కు అత్యంత సన్నిహితుడిగా పేరున్న సెల్వకుమార్ పార్టీని వీడి, అధికార డీఎంకేలో చేరడం తమిళ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## ఆ భారాన్ని కూటమి ప్రభుత్వమే భరించాలి: షర్మిల

-కూటమి ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల తీవ్ర విమర్శలు
-విద్యుత్ ఛార్జీల పెంపునకు ఏపీఈఆర్సీ సిద్ధమవుతోందని ఆరోపణ
-ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వమే విద్యుత్ భారాన్ని భరించాలని డిమాండ్

## ఇండిగో ప్రయాణికులకు ఊరట...

**-రూ. 10,000 పరిహారం ప్రకటన**

-విమానాల రద్దుతో ఇబ్బంది పడిన ప్రయాణికులకు ఇండిగో పరిహారం
-తీవ్రంగా నష్టపోయిన వారికి రూ. 10,000 విలువైన ట్రావెల్ వోచర్లు
-విమాన సర్వీసుల వైఫల్యంపై దర్యాప్తునకు బయటి నిపుణులు
-రద్దయిన విమానాలకు రిఫండ్ల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం

## మెస్సీ ఈవెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదు: సీఎం రేవంత్ రెడ్డి

-మెస్సీ హైదరాబాద్ పర్యటన ప్రైవేట్ కార్యక్రమం అని రేవంత్ వెల్లడి
-ఈవెంట్‌కు హాజరు కావాలని రాహుల్, ప్రియాంకలకు ఆహ్వానం
-ఈ నెల 13న ఉప్పల్ స్టేడియంలో ఎగ్జిబిషన్ మ్యాచ్
-ప్రపంచ ఫుట్‌బాల్ స్టార్ లియోనల్ మెస్సీ హైదరాబాద్ పర్యటన పూర్తిగా ప్రైవేట్

కార్యక్రమమని, దీనితో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యక్ష సంబంధం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దిల్లీ పర్యటన ముగించుకుని తిరిగి వస్తున్న సందర్భంగా ఆయన పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. మెస్సీ పర్యటనను ఒక ప్రైవేట్ సంస్థ నిర్వహిస్తోందని, ప్రభుత్వం కేవలం అవసరమైన సహకారం మాత్రమే అందిస్తోందని ఆయన తెలిపారు.

# గిరిజన పాఠశాలల్లో 417 ఉపాధ్యాయ పోస్టుల అప్‌గ్రేడేషన్‌కు గ్రీన్ సిగ్నల్

**మౌలిక సదుపాయాలకు పెద్దపీట**

రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా జాతీయ రహదారి 16పై భారీ ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తాడేపల్లి వరకు 3.8 కిలోమీటర్ల పొడవున ఆరు లైన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించిన ఎల్1 బిడ్‌ను ఆమోదించారు. ఈ ప్రాజెక్టులో ఇంటర్‌ఛేంజ్‌లు, వంతెనలు, అండర్‌పాస్‌లు కూడా భాగంగా ఉంటాయి. ఈ ప్రాజెక్టు కాంట్రాక్టు విలువ రూ.532 కోట్ల 57 లక్షలుగా నిర్ణయించారు. దీనితో పాటు, చిత్తూరు జిల్లా కుప్పంలోని పలార్ నదిపై ఉన్న చెక్‌డ్యామ్ మరమ్మతులు, పునర్నిర్మాణ పనుల కోసం సవరించిన పరిపాలనా ఆమోదాన్ని కేబినెట్ మంజూరు చేసింది. గతంలో రూ.10.24 కోట్లుగా ఉన్న ఈ ప్రాజెక్టు వ్యయాన్ని రూ.15.96 కోట్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.

**ఉద్యోగులు, విద్యారంగానికి ప్రాధాన్యం**

ప్రభుత్వ ఉద్యోగులకు ఊరట కల్పిస్తూ రెండు విడతల కరవు భత్యం (డీఏ) మంజూరుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా 3.64 శాతం చొప్పున డీఏ చెల్లించనున్నారు. మరోవైపు, గిరిజన ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను పెంచే లక్ష్యంతో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లోని 417 పోస్టులను అప్‌గ్రేడ్ చేశారు. ఇందులో 227 తెలుగు, 91 హిందీ భాషా పండితుల పోస్టులతో పాటు 99 వ్యాయామ ఉపాధ్యాయుల (పీడీ) పోస్టులను స్కూల్ అసిస్టెంట్ల కేడర్‌కు ఉన్నతీకరించారు.

**చట్టాలు, బోర్డులపై కీలక నిర్ణయాలు**

బ్రిటిష్ కాలం నాటి పాత చట్టాలను రద్దు చేస్తూ జైళ్ల సంస్కరణల దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ రూపొందించిన 'మోడల్ ప్రిజన్స్ యాక్ట్ 2023'కు అనుగుణంగా 'ది ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ యాక్ట్, 2025' ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ బిల్లును త్వరలో శాసనసభలో ప్రవేశపెట్టనున్నారు. గంజాయి వంటి నేరాలకు పాల్పడిన ఖైదీలకు సైకియాట్రిస్టులతో కౌన్సెలింగ్ ఇచ్చి వారిలో సంస్కరణ తీసుకురావడంపై మరింత అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీంతోపాటు, రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు పునర్వ్యవస్థీకరణకు కూడా కేబినెట్ ఆమోదించింది. ఈ బోర్డుకు వైర్మన్‌తో పాటు నలుగురు సభ్యులను నియమించనున్నారు.

విరూపాక్ష ఆర్గానిక్స్‌కు 100 ఎకరాల భూమి పారిశ్రామిక అభివృద్ధికి ప్రోత్సాహం అందించే క్రమంలో వైజాగ్%-%చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ పనులకు కేబినెట్ పూర్తి ఆమోదం తెలిపింది. ప్రముఖ సంస్థ విరూపాక్ష ఆర్గానిక్స్‌కు 100 ఎకరాల భూమి కేటాయించాలని నిర్ణయించింది. అమరావతిలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఐదు కంపెనీల ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేసింది. రిలయన్స్ కన్స్యూమర్ యూనిట్ ఏర్పాటుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని కూడా తీర్మానించింది.

రాజధాని అమరావతిలో నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు గవర్నర్ బంగ్లా, దర్బార్ హాల్, గెస్ట్‌హౌస్‌ల నిర్మాణానికి సంబంధించిన బిడ్డింగ్ ప్రక్రియకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటిని రాజధాని నిర్మాణంలో కీలక ముందడుగుగా భావిస్తున్నారు.

# 'అఖండ 2' సినిమాకు తెలంగాణ హైకోర్టు షాక్...

నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న 'అఖండ 2' చిత్రానికి విడుదల ముందు ఊహించని షాక్ తగిలింది. తెలంగాణలో ఈ సినిమా ప్రీమియర్ షోలు, టికెట్ ధరల పెంపునకు అనుమతిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను హైకోర్టు సస్పెండ్ చేసింది. మరికొన్ని గంటల్లో ప్రీమియర్లు ప్రారంభం కానుండగా ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం.వివరాల్లోకి వెళితే, 'అఖండ 2' సినిమాకు ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడం, టికెట్ ధరలు పెంచుకోవడానికి వీలు కల్పించడాన్ని సవాలు చేస్తూ అడ్వకేట్ పాదూరి శ్రీనివాస్ రెడ్డి హైకోర్టులో లంచ్-మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారణ చేపట్టిన న్యాయస్థానం, ప్రభుత్వ జీవోను తక్షణమే నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలంటూ రాష్ట్ర హోంశాఖ, చిత్ర నిర్మాత, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు నోటీసులు జారీ చేసి, తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన ఈ భారీ యాక్షన్ చిత్రం రేపు (డిసెంబర్ 12) ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ రాత్రికి ప్రీమియర్ షోలు పడనున్నాయి. ఇందులో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటించగా, ఆది పినిశెట్టి ప్రతినాయకుడి పాత్ర పోషించారు.తాజా కోర్టు ఆదేశాలతో ఇవాళ రాత్రి జరగాల్సిన ప్రీమియర్ షోలపై గందరగోళం నెలకొంది. టికెట్ ధరల విషయంలోనూ సందిగ్ధత ఏర్పడటంతో అభిమానులు ఆందోళన చెందుతున్నారు.

# ఇండిగో ప్రయాణికులకు ఊరట...

విమాన సర్వీసుల అంతరాయంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులకు ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో గురువారం ఊరట కల్పించే ప్రకటన చేసింది. ఈ నెల ప్రారంభంలో విమానాల రద్దు, ఆలస్యం కారణంగా తీవ్రంగా నష్టపోయిన వారికి రూ. 10,000 విలువైన ట్రావెల్ వోచర్లను అందిస్తున్నట్లు తెలిపింది.ఈ నెల 3 నుంచి 5వ తేదీ మధ్య దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాల్లో వేలాది మంది ప్రయాణికులు గంటల తరబడి చిక్కుకుపోయిన విషయాన్ని అంగీకరిస్తూ, జరిగిన అసౌకర్యానికి సంస్థ విచారం వ్యక్తం చేసింది. ఈ వోచర్లను రాబోయే 12 నెలల పాటు తమ భవిష్యత్ ప్రయాణాలకు ఉపయోగించుకోవచ్చని ఇండిగో ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన పరిహారానికి ఇది అదనమని స్పష్టం చేశారు. ఇప్పటికే రద్దయిన విమానాలకు సంబంధించిన రిఫండ్ల ప్రక్రియను ప్రారంభించినట్లు కూడా సంస్థ వెల్లడించింది.మరోవైపు గత వారం చోటుచేసుకున్న భారీ వైఫల్యాలపై దర్యాప్తు చేసేందుకు బయటి సాంకేతిక నిపుణులను నియమించనున్నట్లు ఇండిగో ఛైర్మన్ విక్రమ్ సింగ్ మెహతా తెలిపారు. సమస్య మూల కారణాలను గుర్తించి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ నెల 8 నుంచి అన్ని గమ్యస్థానాలకు సేవలను పునరుద్ధరించామని, 9 నుంచి కార్యకలాపాలు పూర్తిస్థాయిలో స్థిరపడ్డాయని ఇండిగో పేర్కొంది. సురక్షితమైన, నమ్మకమైన ప్రయాణ అనుభూతిని అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపింది.

### మెస్సీ ఈవెంట్ కు రాష్ట్ర ప్రభుత్వానికి

# సంబంధం లేదు

అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుడు నగరానికి వస్తున్నందున, రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని రేవంత్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమానికి తాను కూడా ఒక అతిథిగా మాత్రమే హాజరవుతున్నానని చెప్పారు. ఈ ఈవెంట్‌కు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు ఆయన వెల్లడించారు. దిల్లీలో కలిసిన ప్రముఖులను కూడా ఈ కార్యక్రమానికి రావాలని కోరినట్లు తెలిపారు.

'మెస్సీ గోట్ ఇండియా టూర్'లో భాగంగా ఈ నెల 13న మెస్సీ హైదరాబాద్ రానున్నారు. ఉప్పల్ స్టేడియంలో జరిగే ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో ఆయన పాల్గొంటారు. ఈ మ్యాచ్‌లో మెస్సీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, పలువురు అంతర్జాతీయ క్రీడాకారులు కూడా రెండు జట్లుగా విడిపోయి ఆడనున్నారు. మెస్సీ పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# అమరావతికి శాశ్వత హోదా..

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి శాశ్వత హోదా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో గానీ, లేదా వచ్చే సమావేశాల్లో గానీ అమరావతిని ఏకైక రాజధానిగా గుర్తిస్తూ బిల్లు ప్రవేశపెడతామని ఆయన తెలిపారు.రాజధానిని 2014 నుంచి గుర్తించాలా? లేక ఇప్పటి నుంచి గుర్తించాలా? అనే దానిపై ఉన్న సాంకేతిక కారణాల వల్లే బిల్లు ఆలస్యమవుతోందని పెమ్మసాని వివరించారు. ఈ ప్రక్రియను ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని అన్నారు. అమరావతి బిల్లుపై వైసీపీ అధినేత జగన్ విషం కక్కుతున్నారని, ఆయనను శాశ్వతంగా రాజకీయ సమాధి చేయాలని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్‌కు పాలన చేతకాకపోవడం వల్లే 34 వేల మంది రైతులు ఇచ్చిన భూములను సద్వినియోగం చేసుకోలేక రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేశారని ఆరోపించారు.అమరావతిని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని, ఇప్పటికే వేలాది మంది నిర్మాణ పనుల్లో పాలుపంచుకుంటున్నారని పెమ్మసాని తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇప్పటికే 16 జాతీయ సంస్థలకు శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. త్వరలోనే హడ్కో, కాగ్, పోస్టల్ భవనం, కేంద్రీయ విద్యాలయాలు వంటివి అమరావతిలో ఏర్పాటు కానున్నాయని పేర్కొన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారుల నిర్మాణానికి కూడా ప్రయత్నాలు ముమ్మరం చేశామని ఆయన వెల్లడించారు.

# యూనియన్ గౌరవ అధ్యక్షులుగా ఎం వెంకటేశ్వర్లు ఎన్నిక.

కావలి

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కార్యాలయంలో కావలి పట్టణ యూనియన్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 60 సంవత్సరాలు దాటిన వారి స్థానంలో మరణించిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. పారిశుద్ధ కార్మికులకు సబ్బులు, చెప్పులు, కొబ్బరి నూనె ,యూనిఫారం, బ్లౌజులు, హెల్త్ కార్డులు, ఇవ్వాలని డైలీ వేజ్ కార్మికులకు పెరిగిన ధరలకు అనుకూలంగా డైలీ వేజ్ వర్కర్స్ కమిటీ పారిశుద్ధ్య కార్మికులకు వేతనం రూ 597 లుగా నిర్ణయించారని కమిటీ ఏదైతే నిర్ణయించిందో ఆ మేరకు డైలీ వేజ్ వర్కర్స్ కు వేతనం అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని తక్షణమే అమలు చేయాలని మున్సిపల్ కార్మిక సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని తెలిపారు. అనంతరం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లీ అంకయ్య అనుమతితో యూనియన్ నూతన గౌరవ అధ్యక్షులు గా ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో రిటైర్డ్ అయిన గతంలో కావలి నియోజకవర్గం లో సుదీర్ఘ అనుభవం కలిగిన సీనియర్ కామ్రేడ్ ఎం వెంకటేశ్వర్ల ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శి వై ఆదినారాయణ, టి వెంకటేష్, ఆర్సి మాలకొండయ్య, పి సుబ్బరాయుడు, సుభాని, ప్రభావతి, శ్రీను, దమ్ము దర్గాబాబు, వెంకటరమణయ్య, డ్రైవర్స్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పేరుతో ఓట్లను లాక్కుంటారు

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగింపునకు గురైతే, మహిళలు వంటింటి ఆయుధాలతో (కిచెన్ టూల్స్)తో సిద్ధంగా ఉండాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్ అనంతరం పేర్లు తొలగింపునకు గురైతే ఊరుకునేది లేదని ఆమె అన్నారు.ఎస్ఐఆర్ పేరుతో మీ తల్లులు, సోదరీమణుల ఓట్లను లాక్కుంటారని ఆమె హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఢిల్లీ నుంచి పోలీసులను తీసుకువచ్చి బెదిరిస్తారని ఆమె ఆరోపించారు. జాబితాలో మీ పేరు లేకపోతే మీ వంటగదిలో వాడే వస్తువులే మీ బలమని ఆమె పేర్కొన్నారు. మహిళలు ముందుండి పోరాడతారని ఆమె అన్నారు.మహిళలు బలవంతులా, బీజేపీ బలమైన పార్టీయా చూడాలనుకుంటున్నానని ఆమె వ్యాఖ్యానించారు. తాను లౌకికవాదాన్ని నమ్ముతానని ఆమె స్పష్టం చేశారు. బెంగాల్ ప్రజలను విభజించేందుకు ఎన్నికల సమయంలో బీజేపీ డబ్బులు పంచుతోందని, ఇతర రాష్ట్రాల నుంచి మనుషులను కూడా దింపుతోందని ఆమె విమర్శించారు.రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, రవీంద్రనాథ్ ఠాగూర్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటి మహనీయులు ఎన్నడూ ప్రజలను విభజించేలా వ్యవహరించలేదని ఆమె అన్నారు. స్వాతంత్ర్యం కోసం బెంగాల్ ప్రజలు ప్రాణాలు త్యాగం చేశారని, ఇప్పుడు భారత పౌరులుగా మనం దానిని నిరూపించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు

# ఇస్రో దూకుడు...

అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ సంస్థ ఈ ఉపగ్రహాన్ని అభివృద్ధి చేసింది. ఈ ప్రయోగం కోసం అక్టోబర్ 19నే ఈ ఉపగ్రహం అమెరికా నుంచి భారత్‌లోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్‌కు చేరుకుంది. ఇది కక్ష్యలో అతిపెద్ద కమర్షియల్ ఫేజ్డ్ అర్రేను కలిగి ఉంటుందని, గతంలో పంపిన బ్లూబర్డ్ ఉపగ్రహాల కన్నా 10 రెట్లు అధిక డేటా సామర్థ్యంతో పనిచేస్తుందని ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ ఒక ప్రకటనలో తెలిపింది.ఇస్రో వాణిజ్య విభాగమైన న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ (%చీ×ూ%) ఈ ప్రయోగాన్ని పర్యవేక్షిస్తోంది. అంతరిక్ష రంగంలో భారత్, అమెరికా మధ్య ఇది రెండో అతిపెద్ద సహకారం. గత జూలైలో ఇస్రో, నాసా సంయుక్తంగా అభివృద్ధి చేసిన 1.5 బిలియన్ డాలర్ల నిసార్ (%చీ×ూూ=%) ఉపగ్రహాన్ని ఇస్రో విజయవంతంగా ప్రయోగించిన విషయం తెలిసిందే.%ాఎవీ%3 రాకెట్ 8,000 కిలోల బరువును లో-ఎర్త్ ఆర్బిట్‌లోకి, 4,000 కిలోల బరువును జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి మోసుకెళ్లగలదు. ఇటీవలే నవంబర్ 2న 4.4 టన్నుల బరువున్న సీఎంఎస్-3 ఉపగ్రహాన్ని ఈ రాకెట్ ద్వారానే విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టారు.

# విజయ్‌కు షాక్...

ముఖ్యమంత్రి స్టాలిన్ సమక్షంలో సెల్వకుమార్ డీఎంకే కండువా కప్పుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. టీవీకేలో కష్టపడి పనిచేసేవారికి గుర్తింపు, గౌరవం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన వారికే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆయన ఆరోపించారు.టీవీకేలో సెల్వకుమార్‌కు అధికారికంగా ఎలాంటి పదవి లేనప్పటికీ, ఆయన విజయ్‌కు వ్యక్తిగతంగా చాలా సన్నిహితుడు. ఈ నేపథ్యంలో ఆయన పార్టీని వీడటం ప్రాధాన్యత సంతరించుకుంది. సెల్వకుమార్ చేరికను డీఎంకే నేతలు స్వాగతించారు. రానున్న రోజుల్లో టీవీకే నుంచి మరిన్ని చేరికలు ఉంటాయని వారు సూచనప్రాయంగా తెలిపారు. ఈ కీలక పరిణామంపై టీవీకే అధిష్ఠానం ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. తమిళనాడులో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో సొంత పార్టీలోని సన్నిహితుడే ప్రత్యర్థి శిబిరంలో చేరడం విజయ్ కి గట్టి దెబ్బేనని చెప్పాలి.

# ఆ భారాన్ని కూటమి ప్రభుత్వమే భరించాలి: షర్మిల

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం చెప్పే మాటలకు, చేసే చేతలకు పొంతన లేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. "చెప్పేవి శ్రీరంగనీతులు.. చేసేవి దొంగ పనులు" అన్నట్లుగా ప్రభుత్వ తీరు ఉందని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపునకు రంగం సిద్ధం చేస్తోందంటూ ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు కరెంట్ ఛార్జీలు పెంచే ప్రసక్తే లేదని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇప్పుడు దానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) సుమారు రూ.15,651 కోట్ల మేర విద్యుత్ ఛార్జీలను పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి, ప్రజాభిప్రాయ సేకరణకు ప్రకటన కూడా జారీ చేసిందని షర్మిల గుర్తుచేశారు. ఇంత జరుగుతున్నా, ప్రజలపై భారం పడదని ముఖ్యమంత్రి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని పదేపదే చెప్పడం పాత చింతకాయ పచ్చడిలా ఉందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే సర్దుబాటు ఛార్జీల పేరుతో రూ.15 వేల కోట్లను ప్రజల నుంచి ట్రూ-అప్ బిల్లుల రూపంలో వసూలు చేసి వారి జేబులకు చిల్లులు పెట్టారని ఆరోపించారు.ఇప్పుడు మరోసారి 'టైమ్ ఆఫ్ ది డే' పేరుతో ఇంకో రూ.15 వేల కోట్లను దోచుకునేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని షర్మిల ఆరోపించారు. నమ్మి ఓటేసినందుకు ఏడాదికోసారి ప్రజలకు ఇలా 'హైటెన్షన్ షాక్' ఇస్తున్నారని, ఆర్థిక లోటు పేరుతో ప్రజల నడ్డి విరవడం దారుణమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ పక్షాన ముఖ్యమంత్రికి కొన్ని డిమాండ్లు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. "మీకు నిజంగా ఛార్జీలు పెంచకూడదనే చిత్తశుద్ధి ఉంటే, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మీద నిలబడాలనుకుంటే, ఏపీఈఆర్‌సీ ప్రతిపాదనలపై తక్షణం స్పందించండి. ప్రతిపాదిత రూ.15 వేల కోట్ల భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని అధికారికంగా ప్రకటించండి. అలాగే, ఇప్పటివరకు ప్రజలపై మోపిన రూ.15 వేల కోట్ల సర్దుబాటు ఛార్జీలను కూడా వెంటనే రద్దు చేయాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

# డిగ్రీ 4వ సెమిస్టర్ ఫలితాలలో ఎంవీఆర్ కళాశాల విద్యార్థుల విజయకేతనం

పలమనేరు

గంగవరం మండల కేంద్రంలోని ఎంవీఆర్ డిగ్రీకళాశాల విద్యార్థులు గురువారం విడుదలైన ఎస్వీయూ డిగ్రీ 4వ సెమిస్టర్ ఫలితాలలో అద్భుత ప్రతిభను కనబరచి పలమనేరు పట్టణంతో పాటు, యూనివర్శిటి నందు మొదటి స్థానంలో నిలిచారని కరెస్పాన్డెంట్ ఎంవీఆర్ రెడ్డి తెలిపారు. ఇందులో బికామ్ గ్రూపు నందు నజీరా 9.62, రమ్య 9.45,పూజిత 9.34,శిరిషా 9.33, హుజైఫా సుల్తానా 9.15, పవిత్ర 9.13,శ్రావణి 9.09,ఐమన్ ఫాతీమా 9:06,బిసిఏ నందు హిమ బిందు 9.34, లయ 9.09,బీబీఏ నందు హారతి 9.12, హరికృష్ణ 9.00,బిఎస్సీ నందు శైలజ 9.00 జిపిఏ పాయింట్లతో ప్రభంజనం సృష్టించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను డిగ్రీకళాశాల కరస్పాండెంట్ తో బాటు ప్రిన్సిపాల్ లక్ష్మీసుధ అభినందించారు.ఇంతటి ఘనవిజయానికి కారణమైన అధ్యాపక బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# అభివృద్ధి - సంక్షేమం  త్రిబుల్ ఇంజిన్ సర్కార్ ధ్యేయం

## -మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి

అక్షర విజేత మంత్రాలయం

నియోజకవర్గ పరిధిలోని గంగులపాడు, ముగలదొడ్డి, బాపులదొడ్డి, కొల్మనపేట గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం కోసం రూ. 1.28 కోట్లతో ప్రభుత్వ అనుమతితో( ఒక్కో పంచాయతీ భవనానికి 32 లక్షలు రూపాయలు) భూమి పూజల కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా ఒక్కో భవన నిర్మాణం కోసం మంజూరు చేసిన నిధులతో శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి  ప్రసంగం

"అభివృద్ధి – సంక్షేమం మా డబుల్ ఇంజిన్ సర్కార్ ప్రధాన ధ్యేయం. గ్రామాల అభివృద్ధిప్రజల సంక్షేమయిరైతుల పురోగతి కోసం మాన్య శ్రీ సీఎం నారా చంద్రబాబునాయుడు సమయానుకూలంగా పనిచేస్తున్నారని..

గతంలో కూడా ఎన్డీఏ పాలనలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేసుకుంటే, ఆ కాలంలో వచ్చిన పురోగతే మనకు ఇప్పుడు పునాది. ఇప్పుడు మన ప్రభుత్వం ఆ అభివృద్ధిని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తోంది.

ఇవాళ ప్రారంభిస్తున్న ఈ పంచాయతీ భవనాలు గ్రామాలకు కొత్త దిశ చూపుతాయి.

ముందుకు వెళ్లాల్సింది మనమే%౫% అభివృద్ధిలో వెనుకడుగు ఉండదు," అన్నారు

రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరవ రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ

గ్రామస్థుల అవసరం ఏంటో, ఏ సమస్యలు అత్యవసరం అనేది తెలుసుకొని ప్రభుత్వం నిధులు కేటాయించడం అభినందనీయం. బిజెపి ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి ప్రసంగం.

"గ్రామాల అభివృద్ధి అంటే భవనాలు కట్టడం మాత్రమే కాదు%౫% వాటి ద్వారా ప్రజలకు అందే సేవలు, పారదర్శక వ్యవస్థ, గ్రామాల స్థాయి పెరుగుదల కూడా ముఖ్యం. ఈ శంకుస్థాపనలతో కోసిగి మండలం అభివృద్ధిలో కొత్త అధ్యాయం మొదలైంది.మన డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నిజమవుతున్నాయి," అన్నారు.

జనసేన, టీడీపీ,  కూతమి ప్రభుత్వం కలిసి పని చేస్తే మాత్రమే గ్రామాలు నిజమైన అర్థంలో బలపడతాయి. ఈ భవనాలు గ్రామ ప్రజలకు చాలా ఉపయోగపడతాయి," అంటూ అన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న వారు బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ బాబురావు కోసిగి మండల సీనియర్

నాయకులు ముత్తురెడ్డి  మండల అధ్యక్షులు రామిరెడ్డి, బసలదొడ్డి ఈరన్న , పెద్దకడబూరు మండల టీడీపీ అధ్యక్షులు బసలదొడ్డి మల్లికార్జున, పెద్దకడబూరు హనుమంత రెడ్డి,జ్ఞానేష్ ,సొసైటీ చైర్మన్లు ఆంజనేయులు నాడిగేని అయ్యన్న, నరసప్ప, కోసిగి మైనార్టీ నాయకులు గౌస్ బాషా,క్లస్టర్ ఇంచార్జి మురళి, రంగారెడ్డి ,పెద్దకడుబుర్ రామాంజనేయులు, అంజి,మరియు కార్యకర్తలు,  గ్రామ పెద్దలు, మహిళలు, యువత భారీగా హాజరై కార్యక్రమాలను విజయవంతం చేశారు

# పిచ్చమ్మచిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనమండలి సభ్యులు  మర్రి రాజశేఖర్ .

తిమ్మాపురం అక్షర విజేత

యడ్లపాడు మండలం తిమ్మాపురం వాస్తవ్యులు పావులూరి శ్యాం ప్రసాద్  (సివిల్ ఇంజనీర్, పావులూరి అసోసియేట్స్) పెద్దమ్మ పావులూరి పిచ్చమ్మ ఈనెల 1న స్వర్గస్తులైనారు.ఈరోజు వారి పెద్దకర్మ తిమ్మాపురం గ్రామము లోని వారి స్వగృహం వద్ద జరుగుచుండగా ఆ కార్యక్రమమునకు హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనమండలి సభ్యులు  మర్రి రాజశేఖర్

# గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట"

చిలకలూరిపేట అక్షర విజేత

శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్ష,కార్యదర్సులు"గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట" అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ రోజు ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి

9 వ వార్డు నెహ్రూనగర్లో  క్లస్టర్,యూనిట్,అధ్యక్ష, కార్యదర్సులు,బూత్ కన్వీనర్లు మరియు ముఖ్య నాయకులను కలుపుకొని పర్యటిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.అభివృద్ధి పనులు నోట్ చేసుకొని  శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకువెళ్తామని తెలియచేసారు. పుల్లారావు  చేసిన  అభివృద్ధిని వార్డు ప్రజలకు తెలియచేస్తు ప్రచారం చేయాలనీ ఈ సారీ విజయధంకా మ్రోగించేలా ఇప్పటినుంచే కార్యక్రమాలు చేయాలనీ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి ముల్లా కరీముల్లా, వార్డు అధ్యక్ష కార్యదర్సులు వెంటేష్, దాసు, బూత్ కన్వీనర్ లు సీతారామిరెడ్డి, వడాలసాంబశివరావు, ఫ్రాన్సిస్, వార్డు ఇంచార్జి రాయి పద్మ,కో క్లస్టర్ మండవ వెంకట్రావు, కో యూనిట్ ఒంటిపులి వెంకట్,బడే మియా, శిఖ నాగరాజు, చిన్ని,ముస్తఫా తదితరులు పాల్గొన్నారు

# నక్కపల్లి యూనిట్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

## అధ్యక్షులుగా నక్కపల్లి మండల పరిషత్ పరిపాలన అధికారి-డి.సీతారామరాజు ఏకగ్రీవ ఎన్నిక

నక్కపల్లి,(అక్షర విజేత):

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ సంఘం నక్కపల్లి మండల యూనిట్ (నక్కపల్లి, ఎస్.రాయవరం, పాయకరావుపేట మండలాలు) ఎన్నికలు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారి

పంచాయతీ రాజ్ మినిస్టీరియల్  అసోసియేషన్ ఉమ్మడి విశాఖ జిల్లా జాయింట్ సెక్రెటరీ వై.రామకృష్ణ

పర్యవేక్షణలో గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఇందులో

పంచాయతీరాజ్ అసోసియేషన్ సభ్యుల నుంచి ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో ఎన్నికలు ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి వై.రామకృష్ణ

ప్రకటించారు.ఈ ఎన్నికలలో

ఏపీ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ అసోసియేషన్ నక్కపల్లి మండల యూనిట్ అధ్యక్షులుగా నక్కపల్లి మండల పరిషత్ పరిపాలన అధికారి

డి.సీతారామరాజు, ఉపాధ్యక్షులుగా

డి.హెచ్ అగ్రహారం

జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల జూనియర్ అసిస్టెంట్ కె.సూరిబాబు,

సెక్రెటరీగా గుంటపల్లి

జడ్పీ ఉన్నత పాఠశాల

జూనియర్ అసిస్టెంట్

డివిఎస్ రాజ కుమానందం రాజు,

జాయింట్ సెక్రెటరీగా

నక్కపల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాల టైపిస్ట్

కె సుజాత,ట్రెజరర్ గా

సత్య నూకరత్నం,

జిల్లా కౌన్సిలర్లుగా

పాయకరావుపేటజి

మండల ప్రజా పరిషత్

సీనియర్ అసిస్టెంట్

బి లక్ష్మణ రాజు,ఎస్.రాయవరం

మండల ప్రజాపరిషత్ సీనియర్ అసిస్టెంట్

ఎంఎన్ మూర్తి లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి  వై.రామకృష్ణ  తెలియజేశారు.ఎన్నికల పరిశీలకులుగా జిల్లా పంచాయతీరాజ్ మినిస్టీరియల్

సంఘం అధ్యక్షులు ఎస్. సత్తిబాబు,ప్రధాన కార్యదర్శి డి.సీతారామరాజు  లు వ్యవహరించగా, నక్కపల్లి,పాయకరావుపేట,ఎస్.రాయవరం మండల పరిషత్ సహా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు

# పేట టిడిపి నేత శివకు రూ.20 వేల ఆర్థిక సహాయం

## -పట్టణ కూరగాయల వ్యాపారుల ఉదారత

## -పట్టణ టిడిపి నేతల ఆధ్వర్యంలో నగదు అందజేత

పాయకరావుపేట,(అక్షర విజేత) :

గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న పట్టణ టిడిపి నాయకులు భజంత్రీల శివకు వైద్య ఆరోగ్య ఖర్చుల నిమిత్తం

టిడిపి పట్టణ టిడిపి అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు,కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు సహా ఆ పార్టీ సీనియర్ నేతల ఆధ్వర్యంలో పట్టణంలోని నలుగురు కూరగాయల వ్యాపారులు రూ.20 వేలు ఆర్థిక సహాయంగా అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. పట్టణంలోని కూరగాయల వ్యాపారులు జూరెడ్డి చిరంజీవి,కోరుబిల్లి సత్తిబాబు,కోలా శ్రీను, కొరుప్రోలు ఆనంద్ తదితరులు టిడిపి సీనియర్ నాయకులు యాళ్ల వరహాల బాబు,పెదిరెడ్డి చిట్టిబాబు,గొర్ల రాజబాబు,జూరెడ్డి ప్రసాద్ ల ఆధ్వర్యంలో గురువారం అనారోగ్యంతో చికిత్స పొందుతున్న శివ స్వగృహానికి వెళ్లి ఈ మేరకు ఆర్థిక సహాయం అందజేసారు.టిడిపి నేత భజంత్రీలు శివ ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో అనివార్య పరిస్థితుల్లో ఆయనకు మోకీలు వరకు కాలు తొలగించిన విషయం తెలిసిందే.అనారోగ్య బారిన పడిన శివ వైద్యం కోసం అతని కుటుంబ సభ్యులు ఇప్పటికే లక్షలాది రూపాయలు ఖర్చు చేశారు.ఆర్థిక స్తోమత అంతంత మాత్రంగానే ఉన్న టిడిపి నాయకుడు శివకు ఈ మేరకు కూరగాయలు వ్యాపారులు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వాదులందరూ ఉద్యమానికి అండగా ఉండాలి

## ఆదోని జిల్లా సాధన జేఏసీ మంత్రాలయం మండల కన్వీనర్ రామతీర్థం అమ్రేష్

అక్షర విజేత మంత్రాలయం

మంత్రాలయం నియోజకవర్గం లో ఉండే విద్యార్థి, యువజన, ప్రజా సంఘ నాయకులు, ఉపాధ్యాయ,ప్రైవేటు అసోసియేషన్ అందర్నీ ఉద్యమాలకు అండగా ఉండాలని కోరిన ఆదోని జిల్లా సాధన జేఏసీ మంత్రాలయం కన్వీనర్ రామతీర్థం అమ్రేష్ కోరారు మంత్రాలయం అర్బన్ నందు ఆదోని జిల్లా సాధనకై రేపటినుండి జరగబోయే రిలే నిరాహార దీక్షలకు సంఘీభావంగా అన్ని ప్రజా సంఘాలు ప్రజాస్వామ్యవాదులు అండగా ఉండాలని అందరికి జేఏసీ కన్వీనర్ రామతీర్థం అమరేష్ ఆహ్వాన పత్రికలు అందజేశారు ఈ సందర్భంగా అమ్రేష్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు నూటికి నూరు శాతం ప్రజలు ప్రతి ఒక్కరు ఆదోని జిల్లాని కోరుకుంటున్నారని ప్రజా మద్దతు జేఏసీకి ఉంటుందని ప్రజలు తెలపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజా మద్దతుతో ఆదోని జిల్లా సాధించేంతవరకు ప్రతి ఒక్కరూ ఉద్యమాలతో ముందుకు రావాలని అన్నారు, దళిత సీనియర్ నాయకులు యోబు, కయ్యాను, సుందర్ రాజు, దేవదాను, సుగురు

రాజేష్, రిటైర్డ్ ఎంఈఓ ఈరన్న కి, ప్రైవేట్ లెక్చరర్ అసోసియేషన్ ఈరన్న, రామకృష్ణ, ప్రభాకర్ హ్యూమన్ రైట్స్ ఫోరం శ్రీనివాసులకు మంత్రాలయం ఎంఈఓ రాఘున్న గారికి వీఆర్వో అసోసియేషన్ భీమయ్య, ఆనందు ఏపీటీఎఫ్ టీచర్స్ రామ్మోహన్,చంద్రశేఖర్ బీసీ సంఘ నాయకులు వీరేష్, సుగురు శ్రీనివాసులు,భీమేష్, , శ్రీనివాసులు, చిలకలడోన శివరాముడు, విజయుడు, చిలకలడోన రంగన్న, నెపోలియన్, దేవపుత్ర తరపున ఆ గ్రామ దళితులకు, ఆటో యూనియన్ అసోసియేషన్ యేసు మరియు రాజులకు చిలకలదోన బీసీ సంఘ నాయకులు శివరాముడు, విజయుడు సర్పంచ్ హనుమప్ప లకు వివిధ సంఘ నాయకులు అందర్నీ ఉద్యమాలకు మద్దతుగా ఉండాలని కోరారు.

# శ్రీ మఠం లో బంగారు పల్లకి సేవ

## -బంగారు పల్లకి లో మృత్తికా బృందావనం ఊరేగింపు

అక్షర విజేత మంత్రాలయం

పవిత్ర తుంగభద్రా నది తీరాన వెలసిన ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో గురువారం అర్చకులు బృందావన ప్రతిమను బంగారు పల్లకిలో ఉంచి అశేష జనవాహిని నడుమ అంగరంగ వైభవంగా ఊరేగించారు. పల్లకీ సేవ చేయించిన భక్తుల పేరు మీద అర్చకులు సంకల్ప పూజలు నిర్వహించారు. అనంతరం బంగారు పల్లకిలో బృందావన ప్రతిమను ఉంచి వేద పండితుల  మంత్రోచ్ఛారణల నడుమ, మంగళ వాయిద్యాల నడుమ,భాజా భజంత్రీల నడుమ ప్రాకారం చుట్టూ ఊరేగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం దివాన్ శ్రీనాథ్ ఆచార్, బృందావన అర్చకులు కపిల్ స్వామి, వేదవ్యాస,సహాయ పీఆర్వో హొన్నాళ్ళి వ్యాసరాజాచార్, అనంత, గేట్ ప్రహ్లాద స్వామి తదితరులు పాల్గొన్నారు.శ్రీ మఠం సెక్యూరిటీ సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు

# కూటమి నేతలు తానా అంటే తందానా అంటున్న అధికారులు..

**-అవసరం లేకున్నా బిల్లులకోసం బాత్రూం నిర్మాణాకి ప్రయత్నాలు..**

**-నీటి పైప్ లైన్ ధ్వంసం చేసి గాలికొదిలేసిన కాంట్రాక్టర్లు**

**-తక్షణమే చర్యలు తీసుకోకుంటే కలెక్టర్ కు పిర్యాదు చేస్తామంటున్న వైసీపీ లీడర్ అక్కలరెడ్డి నారాయణ రెడ్డి**

అక్షరవిజేత,అనంతసాగరం/నెల్లూరు బ్యూరో : గ్రామాలలో గ్రామాభివృద్ధి కోసం ప్రజల వద్దకే పరిపాలన అన్న రీతిలో ఏర్పాటు చేయబడిన సచివాలయాల పరిధిలో ఇదివరకే బాత్రూంలను నిర్మించి సచివాలయ సిబ్బందికి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు చేకూరకుండా సజావుగా జరిగిపోతున్న క్రమంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి నాయకుల యొక్క స్వార్థానికి వారి లాభాపేక్షానికి అవసరం లేకపోయినా బిల్లులు చేసుకుని సొమ్ము చేసుకునేందుకు నూతనంగా బాత్రూంలు నిర్మించాలని.. గ్రామస్తులందరూ వ్యతిరేకించినా ఆ స్థలంలో వద్దు అని మరొక గ్రామభివృద్ధికి నిధులు వెచ్చించమని చెప్పినా వినకుండా.. ఆగ మేఘాల మీద గుంతలు తీశారు ఆ గుంతల తీసే క్రమంలో గ్రామంలోకి నీటి ట్యాంకు నుండి నీరు వెళ్లే పైప్ లైన్ కాస్త ధ్వంసం చేసి ప్రస్తుతం గ్రామస్తులకు నీటి కొరతను ఏర్పరిచారు.

ఇది మరి ఎక్కడో కాదు అనంతసాగరం మండలంలోని బి.అగ్రహారం గ్రామంలో కూటమి నాయకుల యొక్క స్వార్థానికి బిల్లులు చేసుకుని లాభార్జితం ఆశించే దిశగా గ్రామంలోని సచివాలయం వద్ద నూతనంగా బాత్రూంలు ఏర్పాటు చేయాలని గుంతల తొవ్వగా క్రింద ఉన్న నీటి పైపులైను ధ్వంసం అవ్వి గ్రామంలో నీటి కొరత ఏర్పడిందని కూటమి నాయకుల యొక్క స్వార్థానికి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. కూటమినేతలు తానా అంటే అధికారులు తందానా అన్న రీతిలో వ్యవహరిస్తున్నారని.. అవసరం లేకున్నా వాళ్ళ యొక్క బిల్లుల కోసం బాత్రూం నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తూ పైపైన్ ధ్వంసం చేసి గాలికి వదిలేసిన కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని చర్యలు తీసుకొని క్రమంలో జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు చేసి ప్రభుత్వ సొమ్మును వృధా చేస్తున్న వారిపై మరియు వారికి మద్దతుగా నిలిచిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరడం జరగబోవునని వైసీపీ లీడర్ అక్కల రెడ్డి నారాయణరెడ్డి హెచ్చరించారు.

# అరకు మినీ అంగన్వాడీ కార్యకర్తలకు పదోన్నతి.

## నియామక ఉత్తర్వులు సెల్ ఫోన్లను అందజే ఎమ్మెల్యే రేగం మచ్చలింగం

అక్షర విజేత అరకులోయ.

అరకు వ్యాలీ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం,ని మినీ అంగన్వాడి కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు గురువారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అరకు నియోజకవర్గ పరిధిలో ఉన్న డుంబ్రిగూడ,అరకు వ్యాలీ,అనంతగిరి మండలాలకు చెందిన మొత్తం 44 మంది మినీ అంగన్వాడీ కేంద్రాలలో పనిచేస్తున్న కార్యకర్తలు,మెయిన్ అంగన్వాడీ కార్యకర్తలుగా పదోన్నతులు అప్‌గ్రేడ్ పొందడం జరిగింది.అందులో భాగంగా అరకు వ్యాలీ మండలానికి చెందిన తోమేది మంది మినీ అంగన్వాడీ కార్యకర్తలు,మెయిన్ అంగన్వాడీ కార్యకర్తలుగా పదోన్నతులు అప్‌గ్రేడ్ పొందడంతో నియామక ఉత్తర్వులను అంగన్వాడి సెంటర్లలోని వర్కర్లు లబ్ధిదారుల వివరాలు యాప్ లో నమోదు చేయుటకు మొబైల్ ఫోన్లను అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, చేతులు మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మత్స్య లింగం అంగన్వాడి టీచర్లు మెయిన్ కార్యకర్తలతో మాట్లాడుతూ

అంగన్వాడీ కేంద్రాల్లోపిల్లలు,గర్భిణులు,బాలింతలు, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు

చేసుకునేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.యస్.ప్రాజెక్ట్ అరకు సి.డి.పి.ఓ.సి.హెచ్.లక్ష్మీ లావణ్య, అంగన్వాడీ టీచర్లు మరియు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

# జవహర్ నవోదయ విద్యాలయ 6వ తరగతిలో ప్రవేశానికి ఎంపిక పరీక్ష కోసం అవగాహన సదస్సు పాల్గొన్న జిల్లా అసిస్టెంట్ కమిషనర్ గోవింద్ నాయక్ ప్రిన్సిపాల్ ఈ పద్మావతి

అక్షర విజేత ఎమ్మిగనూరు

2026-27 విద్యా సంవత్సరంనకు 6వ తరగతిలో ప్రవేశానికి, జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష కోసం ఉమ్మడి కర్నూల్ జిల్లాలోని 24 పరీక్షకేంద్రాలలో, పరీక్ష నిర్వహించుటకు ఏర్పాట్లు చేయడం జరిగినది. మొత్తం 6469 మంది అభ్యర్థులు ఈ ప్రవేశ పరీక్షకు రిజిస్టర్డ్ చేసుకున్నారు.

ఈ పరీక్ష నిర్వహించుటకు పరీక్షా కేంద్రం యొక్క సెంటర్ సూపరింటెండెంట్/ సెంటర్ లెవెల్ అబ్జర్వర్స్ కు అవగాహన సదస్సు ను కర్నూల్ జిల్లా లోని ఎ-క్యాంప్ మోంటెస్సోరి స్కూల్ లో నిర్వహించడం జరిగింది. 24 కేంద్రాలనుండి ( కర్నూల్-15 మరియు నంద్యాల-9) సెంటర్ సూపరింటెండెంట్/ సెంటర్ లెవెల్ అబ్జర్వర్స్ పాల్గొన్నారు.

కర్నూల్ జిల్లా అసిస్టెంట్ కమీషనర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ గోవింద్ నాయక్ మాట్లాడుతూ పరీక్ష సజావుగా జరిగేటట్లు అందరు పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని చెప్పారు.

జవహర్ నవోదయ విద్యాలయ బనవాసి ప్రిన్సిపాల్ ఈ .పద్మావతి మాట్లాడుతూ పరీక్షా కేంద్రం లో అభ్యర్థులకు ఎగ్జామ్స్ రాయటానికి కావలసిన ఏర్పాట్లను మరియు పరీక్షా సజావుగా జరిగేటట్లు నిర్వహించాలని సెంటర్

సూపరింటెండెంట్/ సెంటర్ లెవెల్ అబ్జర్వర్స్ కు అవగాహన చేయడం జరిగినది.

గమనిక:- 1. అభ్యర్థులకు ఏమైనా సందేహాల నివృతి కొరకు ఈ క్రింది నెంబర్ కు సంప్రదించగలరు. 085212-294545, 8074952380,9985738899

2. పరిక్షా తేదీ : 13.12.2025 (శనివారం) ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 01:30 వరకు పరీక్ష నిర్వహించబడును.

ప్రిన్సిపాల్ (ఈ. పద్మావతి )

# రెండవ రోజు ఆదోని జిల్లా సాధన జేఏసీ రిలే దీక్షలకు ప్రజా సంఘాల మద్దతు

## -ఆదోని జిల్లా చేయకపోతే మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటాం

అక్షర విజేత ఎమ్మిగనూరు

ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో రెండో రోజు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదోని జిల్లా సాధనకై ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో మద్దతుగా పాల్గొన్న ఎమ్మిగనూరు వైఎస్ఆర్సిపి సమన్వయకర్త రాజీవ్ రెడ్డి యువసేన విద్యార్థి నాయకులు దీక్షా శిబిరంలో పాల్గొనడం జరిగింది , ఈ సందర్భంగా ఆదోని జిల్లా సాధన జేఏసీ గౌరవ అధ్యక్షులు కమల గణేష్ , బతకన్న, రాజీవ్ రెడ్డి యువసేన నాయకులు బాబూలాల్, చాంద్ బాషా, ఆదోని జిల్లా సాధన విద్యార్థి జేఏసీ నాయకులు శేఖర్ నాయుడు ఉదయ్, రఘు, కృష్ణ, కాజా, ఆఫ్రిద్ లు దీక్షలో కూర్చున్న సభ్యులకు పూలమాల, కండువా వేసి దీక్ష ప్రారంభించారు ఈ దీక్షకు ప్రజాసంఘాల నాయకులు ఎంపీజే రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖాదీర్ మూమెంట్ ఫర్ యూత్ నాయకులు ఇస్మాయిల్ , చాంద్ , సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు రాజు, సిపిఐ ఎంఎల్. నాయకులు సత్యన్నా , మాల మహానాడు నరసన్న మాట్లాడుతూ ఆదోని జిల్లా గా ప్రకటించడానికి ఆదోని పట్టణానికి అన్ని అర్హతలు ఉన్నాయని ఇతర నియోజకవర్గాలకు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని రాయలసీమ పశ్చిమ ప్రాంత అభివృద్ధిని చేయాలంటే పరిపాలకులు ఆదోని జిల్లాగా ప్రకటించాలని పరిపాలన వికేంద్రీకరణ చేయాలని అభివృద్ధిలో వెనుకబడిన ఈ ప్రాంతం లో వలసలు నివారించాలంటే పరిశ్రమలు ఏర్పాటు ఉపాధి కల్పన సాగునీరు తాగునీరు అందుబాటులోకి వస్తే వలసలు ఆగుతాయని సాగునీరు తాగునీరకై పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను సరిగా తిన పూర్తి చేయాలని అన్నారు తక్షణమే కోటవే ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వీడి పశ్చిమ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేయాలని డిమాండ్ చేశారు ,ఈకార్యక్రమంలో,ఇమ్రాన్ ,ప్రకాష్ రెడ్డి , చికెన్ రాజా హుసేని ,సూర్యప్రకాశ్ రెడ్డి, నాగలదిన్నె మహమ్మద్, నూర్ భాషా గువ్వల దొడ్డి గిడ్డయ్య, రామకృష్ణ యాదవ్ ,భరత్ రెడ్డి ,బోయ శ్రీను, డిజి ఫణీంద్ర, రాము, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు

# రేపు అనంతగిరిలో సియ్యారి దొన్ను దొర ఆధ్వర్యంలో టిడిపి గ్రీవెన్స్

అక్షర విజేత అరకులోయ.

తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు , తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మానవ వనరులు మరియు ఐటి శాఖ మాత్యులు నారా లోకేష్, ఆదేశాల మేరకు శుక్రవారం అనంతగిరి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర, ఆధ్వర్యంలో ఉదయం పది గంటల నుంచి తెలుగుదేశం గ్రీవెన్స్ ప్రారంభం కాబోతుంది. అరుకు నియోజకవర్గంలో ఉన్న ప్రజలు వారి వారి సమస్యలను వ్యక్తిగతంగా ఈ గ్రీవెన్స్ కు హాజరై తెలియపరచాలని, ప్రభుత్వం చేపట్టిన ఈ గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని అన్నారు.

## రిలే దీక్షలకు మద్దతు తెలపాలని వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి ను కోరిన బి యస్ యస్ నాయకులు సుంకేశ్వరి స్వామి నాదం ఆదము

అక్షర విజేత మంత్రాలయం

ఆదోని జిల్లా కోసం 12వ తేదీ నుండి మంత్రాలయంలో జరగబోవు రిలే నిరాహార దీక్షలకు వైఎస్ఆర్సిపి పార్టీ నుండి మద్దతు తెలపాలని బిఎస్ఎస్ మరియు ఆదోని సాధన సమితి జేఏసీ నాయకులు స్వామినాథం, ఆదములు వైసీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి కి ఆహ్వాన పత్రం అందజేసి పార్టీ నుండి సంపూర్ణ మద్దతు ప్రకటించాలని కోరారు, ప్రజా సౌలభ్యం కోసం ఆదోని జిల్లా సాధించేంతవరకు ఉద్యమాలలో భాగస్వాములు కావాలని అన్నారు.. వివిధ గ్రామాల నుంచి వివిధ మండలాల నుంచి ఆదోని జిల్లా అయ్యేంతవరకు బిఎస్ఎస్ తరపున బలంగా పోరాటం చేయాలని అంటున్న బిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రామతీర్థం అమ్రేష్ తెలియజేయడం జరిగింది..

## మండలం లో శాంతి భద్రతలే ధ్యేయంగా ముందుకు నడుస్తున్న- ఎస్సై క్రాంతికుమార్

అక్షర విజేత జీలుగుమిల్లి ఏలూరు జిల్లా

జీలుగుమిల్లి మండలంలో గల రౌడీషీటర్లను ఈరోజు స్టేషన్కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ చేసి వారి ఎటువంటి అసంఘిక కార్యక్రమాలు లేదా క్రిమినల్ కేసులలో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి వారి సత్ప్రవర్తన కొరకు బైండోవర్ చేసి ఎమ్మార్వో కోర్టులో ప్రొడ్యూస్ చేయడం జరిగినది.

## మండల లో సచివాలియం పోలీసులుకు సూచనలు ఇస్తున్న -ఎస్సై క్రాంతి కుమార్

అక్షర విజేత జీలుగుమిల్లి ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలో గల జి ఎం ఎస్ కె లతో మీటింగ్ ఏర్పాటు చేసి,మన మండలంలో గల అన్ని పాఠశాలలను విజిట్ చేసి, విద్యార్థి విద్యార్థులకు పోస్కో,సైబర్, క్రైమ్స్ , శక్తి యాప్స్ ,డ్రగ్స్ చట్టాలపై అవగాహన కల్పించాలని, గ్రామాలలో ఏటువంటి అసంఘిక కార్యక్రమాలు జరగకుండా ముందస్తు సమాచారం పోలీస్ స్టేషన్ అందించాలని తెలియజేయడమైనది.

## సొలస గ్రామంలో మిరప పంటల పరిశీలన..

సొలస అక్షర విజేత

ఎడ్లపాడు మండలంలోని సొలస గ్రామంలో రైతుల మిరప పొలాలను స్థానిక ఉద్యాన పరిశోధన స్థానం లాఫామ్ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ సి.వెంకట రమణ, చిలకలూరిపేట ఉద్యాన అధికారి ఆర్. శ్రీలక్ష్మి గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా అధికారులు మిరప పంటలో నల్లి, తామర పురుగులు, వైరస్ వ్యాధుల నియంత్రణ చర్యలు చేపట్టాల్సిన విధానంపై రైతులకు వివరించారు.సమగ్ర సస్యరక్షణచర్యలను పాటించడం ద్వారా ఉత్పత్తి నష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షులు ఎం. వీరారెడ్డి, గ్రామ ఉద్యాన సహాయకులు, సొలస గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులు చిన రాజేష్ - వర్షిణి లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్

గొరిజవోలు అక్షర విజేత

నాదెండ్ల మండలం గొరిజవోలు గ్రామ వాస్తవ్యులు గారపాటి పెదరాయప్ప కుమారుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు చిన రాజేష్ వివాహం వారి స్వగృహం నందు జరుగుచుండగా ఆ వేడుకకు హాజరై నూతన వధూవరులు చిన రాజేష్ - వర్షిణి లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్

...ఈ కార్యక్రమంలో వారివెంట గారపాటి ఇశ్రాయేలు, యెనుమల పెద సూరారెడ్డి , పొన్నం వీరస్వామి , పొన్నం రామయ్య పొన్నం నాగేశ్వరరావు , గరికపాటి బాజీ , గరికపాటి బొల్లయ్య తదితరులున్నారు.